నమస్తే తెలంగాణ
Namasthe Telangana



# వంటల పోటీల్లో వయోవృద్ధులు



మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన కుక్‌ఫెస్ట్‌లో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్

కొండాపూర్, నవంబర్ 14 : మాదాపూర్‌లోని వెస్టిన్ హోటల్‌లో ప్రెగో రెస్టారెంట్, వెస్టిన్ హోటల్ సంయుక్తంగా సీనియర్ సిటిజన్స్ కోసం బుధవారం 'కుక్‌ఫెస్ట్' పేరిట వంటల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన 21మంది సీనియర్ సిటిజన్స్(మహిళలు) కుక్‌ఫెస్ట్‌లో పాల్గొని వంటలు చేశారు. నాలుగు బృందాలుగా ఏర్పడి ఫీజ్జాలు, డెజర్ట్స్, సూప్స్ అండ్ సలాడ్స్, పాస్తాలను తయారు చేశారు. ప్రముఖ చెఫ్‌ల ఆధ్వర్యంలో వంటకాలను సిద్ధం చేశారు. వారు తయారు చేసిన వంటకాలను అక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆరగించారు. ఇలాంటి కార్యక్రమాలు సీనియర్ సిటీజెన్స్‌లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపుతాయని వారు పేర్కొన్నారు.